నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

సమయ వేళలు పాటిస్తున్నారా..?



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఉమారాణి

కేజీబీవీని సందర్శించిన సెక్టోరియల్ అధికారి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా జిఈసిఓ ఉమారాణి సందర్శించారు. ప్రత్యేక అధికారిని సుశీలను అడిగి విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియ నివేదికను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్ఎన్, యుడైస్ ప్లేస్, మరియు ఉన్నతి ప్రోగ్రామ్స్ ఏ విధంగా నడుస్తున్నాయో తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. టీచర్లు సరైన సమయానికి వస్తున్నారా లేదా తెలుసుకొని పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగిన వసతులు సమకూర్చాలని సూచించారు. ఆమె వెంట కేజీబీవీ సిబ్బంది, విలీన విద్య ఉపాధ్యాయులు వెంకటేశం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అశోక్ తదితరులున్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి



నవతెలంగాణ-రామారెడ్డి

ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పిస్తూ కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో సవిత పంచాయతీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు నర్సరీలో మొక్కలు పెంచడానికి బ్యాగు ఫిల్లింగ్, విత్తనాలు నాటడం, నాటిన మొక్కలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ ఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.



కామారెడ్డిలో ఆందోళన చేపట్టి నినాదాలు చేస్తున్న మెడికల్ రిప్రజెంటేటీవ్‌లు

మెడిసిన్ ధరలపై జీఎస్టీ తొలగించాలి

- మెడికల్ సేల్స్ రీప్రజెంటేటీవ్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్




నిజామాబాద్‌లో..

మెడిసిన్‌లపై ఉన్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించాలని మెడికల్ సేల్స్ రీప్రజెంటేటీవ్ యూనియన్ (సీఐటీయూ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. యూనియన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో, మెడికల్, సెల్స్ రిప్రజెంటివ్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ ను ప్రతిష్టంగా అమలు చేయాలన్నారు. నకిలీ, నాసిరకం మందులను నిషేధించాలని, మందుల రంగంలో ప్రభుత్వ కంపెనీలను బలోపేతం చేయాలని, డిజిటల్ విధానాన్ని, ట్రాకింగ్‌ను ఆపాలన్నారు. ఆన్‌లైన్ అమ్మకాలను నిలిపివేయాలి అన్నారు. వైద్య, ఆరోగ్య రంగానికి జీడీపీలో నుండి ఐదు శాతం నిధులు కేటాయిం చాలన్నారు. ఈ సమ్మెలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, యూనియన్ నాయకులు రవీంద్ర చారి, ప్రేమ్, సంతోష్ కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మెడకల్ రిప్రజెంటేటీవ్‌లు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ల మేనేజ్‌మెంట్ నిఘా పేరిటా అరాచకాలు చేస్తున్నాయని విమర్శించారు. టార్గెట్ పేరిట మానసిక వొత్తిడికి గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ రిప్‌ల డిమాండ్‌లు నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎంఎస్ ఆర్ యు కోశాధికారి శ్రీనివాస్, విపి కరీముల్లా, సంపత్, శ్రీపాద్ లక్ష్మీకాంత్, మణిదీప్, శ్రీనివాస్, జగదీష్, గిరీష్ తో పాటు 60 మంది మెడికల్ రెప్స్ పాల్గొన్నారు.

మారుమూలం.. అభివృద్ధికి దూరం



- త్రిభాష సంగమం.. జుక్కల్ నియోజకవర్గం
- ఎక్కడి మురుగు అక్కడే.. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు
- కొత్త ప్రభుత్వమైన జుక్కల్ గోడును పట్టేనా..?

నవతెలంగాణ-జుక్కల్

త్రిభాష సంగమం.. జుక్కల్ నియోజకవర్గం. మారుమూల నియోజకవర్గం కావడంతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఎవరు అధికారంలోకి వచ్చినా ఇక్కడి సమస్యల పరిష్కారం అంతంతే. ఎన్నికలప్పుడు తమ బతుకులు బాగుచేసే వారు వస్తారని ఆశించడం.. గెలిచిన తర్వాత తమ పనుల్లో తాము నిమగ్నమై ప్రధాన సమస్యలు పట్టించుకోకుండా పోవడం పరిపాటిగా మారిందని నియోజకవర్గ వాసులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా రోడ్లపై పారుతున్న మురుగు, దుమ్ముపట్టి ఉన్న మట్టిగోడలు.. గుంతలమయమైన రోడ్లే దర్శణమిస్తుంటాయి. తాజాగా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లక్ష్మికాంత్‌రావ్ అయినా తమ ఆశలను నెరవేరుస్తారా అని స్థానికులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో జుక్కల్ నియోజకవర్గం 1957లో భాష ప్రాతిపదికన ఏర్పడింది. 1956కు ముందు జుక్కల్ నియోజకవర్గం మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా పరిధిలో ఉండేది. 1956 తరువాత భాష ప్రాధాన్యతపై నాందేడ్ జిల్లా నుంచి అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోకి మార్చబడింది. 1978లో ఎస్సీ నియోజకవర్గం కిందకు మార్చారు. జుక్కల్ నియోజకవర్గం అటు కర్నాటక, ఇటు మహారాష్ట్రతో కలిసి మూడు భాషల సంగమంగా కీర్తి గడిచింది.

గతమెంతో ఘనం అన్నట్టు.. మూడు రాష్ట్రాలతో సరిహద్దులో ఉన్నా.. అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉంది. నియోజకవర్గ ఏర్పడిన తర్వాత 19 మార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఎమ్మెల్యేలు



వచ్చారు వెళ్లారు తప్పా.. జుక్కల్ నియోజకవర్గం తలరాతని మార్చలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిరక్ష్యరాస్యత, నిరుద్యోగం తాండవించి గ్రామాలలో యువకులు ఖాళీగా ఉంటు చెడు వ్యసనాలకు అలవాటు పడి విచ్చల విడితనం పెరిగి పోయింది. గ్రామాలలో యువకులకు పిల్లను ఇవ్వడానికి అమ్మాయి తల్లిదండ్రులు ముందుకు రావడం లేదు. యువతకు ఉద్యోగ కల్పించేలా ఒక్క ఇండస్ట్రీ సైతం ఏర్పాటుచేయకపోవడం దారుణం.. దీంతో ఇతర పట్టణ ప్రాంతాలకు వలసలు పెరిగాయి. ప్రస్తుతం నియోజకవర్గంలో జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, డొంగ్లి, పెద్ద కొడప్ గల్, పిట్లం, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ ఇటీవలే ఏర్పడిన మండలాన్ని పరగిణలో తీసుకుని ఎనమిది మండలాలకు చేరింది. అన్ని మండలాలోతో కలిపి సుమారుగా 40వేల మంది పట్టణాలకు వలసలు వెళ్లినట్టు 2023 ఎన్నికలలో రాజకీయ నాయకులు ఓటర్ల లిస్టులో నుంచి తీసిన లెక్కలివి.

నిరక్ష్య రాస్యత

నియోజకవర్గంలో నిరక్ష్యరాస్యత తాండవిస్తోంది. పాత తరంలో చదువు మీద అయిష్టంగా ఉంటున్న వారు గిరిజనులు నేడుకూడా విద్యకు దూరం అవుతున్నారు. అక్షరాస్యత సాధించేం దుకు గతం నుండి ఏ ప్రాదాన్యత ఇవ్వకపోవడం విద్యవ్యవస్థ పైన నిర్లక్ష్యం ప్రభూత్వాల వైఖరి ముఖ్యమైన కారణం అని తెలుస్తోంది.

త్రీభాష సంగమం

నియోజకవర్గంలో తెలుగు, కన్నడ, మరాఠీ బాషలు మాట్లాడుతుంటారు. విటీతో పాటు ఇంగ్లీష్, ఉర్దు, హింది బాషలు కూడా కొంతమేర జనాలకు వచ్చు. మూడు రాష్ట్రాల సరిహద్దులు కావడంతో త్రీ భాష పైన పట్టు ఎక్కువగా ఉంటుంది. అందువలన అరుదుగా అన్ని బాషల వారు మాట్లడటం జర్గుతుంది.

ఇప్పటి వరకు 19 సార్లు ఎన్నికలు

1957 నుండి 2023 వరకు 19 సార్లు ఎన్నికలు జరిగాయి. 5 సార్లు కాంగ్రెస్ పార్టీ, మరో ఐదు సార్లు టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా, మూడూ పర్యాయాలు స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. 1957లో మాదారావ్ దేశ్ పాండే , 1962లో మద్నూర్ మండల వాసి నాగ్ నాథ్ తమ్మేవార్, 1967 లో శాంతాపూర్ ఎస్. విఠల్ రెడ్డి , 1972లో ఎస్. విఠల్ రెడ్డి, 1978లో సౌదాగర్ గంగారామ్ , 1985లో ఎస్. పండరి. 1989లో ఎస్. గంగారామ్ , 1994 లో ఎస్. పండరి, 1999లో అరుణాతార, 2004లో ఎస్. గంగారామ్, 2009 నుంచి 2018 వరకు మూడు పర్యాయాలు హన్మంత్ షిండే గెలుపొందారు. తాజాగా 2023 ఎన్నికల్లో లక్ష్మీకాంతారావ్ ఎమ్మెలేలుగా విజయం సాదించారు. అయితే కొత్త ఎమ్మెల్యేపై నియోజకవర్గ వాసులు గంపెడాశలు పెట్టుకున్నారు. నిరక్షరాస్యతను పారద్రోలి, అభివృద్ధి బాటలో నడిపించాలని స్థానికులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థ నాశనం

- అసెంబ్లీలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



మాట్లాడుతున్న మదన్‌మోహన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎండగట్టారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ మిషన్ భగీరథ నీరు కూడా సరఫరా సరిగా చేయలేదని అన్నారు. ఇటీవల ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు వారు ఆవేదన వ్యక్తం చేశారని గత ప్రభుత్వంలో సరిగ్గా జీతాలు కూడా సమయానికి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిపారు. సిబిల్ స్కోర్ తగ్గిపోయిందని తద్వారా వారికి రావాల్సిన లోన్స్ కూడా తీసుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈఎంఐలు కట్టలేక ఎన్నో బాధలు పడ్డారని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో డబుల్ బెడ్రూంలో ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదని, గత ప్రభుత్వ హయాంలో సర్పం చులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఎన్నో చూసామని ఆరోపించారు.

కాలేజీ భూములు కాపాడాలి

- చుట్టూ ప్రహరీ నిర్మించాలని విద్యార్థి సంఘాల వినతి



వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భూములను కబ్జా చేయడానికి ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని భూముల రక్షణ కోసం కాలేజీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్ కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ శిశు మందిర్ యాజమాన్యం 2018 ఫిబ్రవరిలో రెండు ఎకరాల తప్పుడు లీజు రిజిస్ట్రేషన్ చేయించుకొని భూకబ్జాలకు పాల్పడుతుందని ఆరోపించారు. శిశు మందిర్ పాఠశాలను వెంటనే ప్రిన్సిపాల్ స్వాధీనం చేసుకొని, కర్షక్ బీ.ఎడ్ కళాశాలను ప్రభుత్వం ఆధీనంలో నడిపించాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ఎస్ ఆజాద్, ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విటల్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్, బీసీ వి ఎస్ జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్దా బుధవారం ఎల్లారెడ్డి సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా 12 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపినా, వాహన దారులు సరైనా ధ్రువపత్రాలు కలిగి ఉండకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఐ గణేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు స్పష్టమైన కార్యాచరణ

- సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్ జితేశ్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

పార్లమెంట్ ఎన్నికలకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తిస్తున్నామన్నారు.

రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో బుధ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లా డారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యల పట్ల కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేం దుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ప్రతిరోజూ రిటర్నిగ్ అధికారులతో సమీక్షిస్తున్నానని, త్వరలో అన్ని దరఖా స్తులను పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తిస్తున్నామన్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పుల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ, తుది ఓటరు జాబితాను రూపొందిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలను ఖరారు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, భద్రతా పరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వికాస్ రాజ్ సూచించాగా అందుకు తగు చర్యలు తీసుకుం టామని కలెక్టర్ తెలిపారు అదేవిధంగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ నివేదికలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

సిద్ధంగా ఉండాలి

అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంటు ఎన్నికల ను కూడా ప్రశాంత వాతావరణంలో, సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టా లని సూచించారు. పార్లమెంటు నియోజ కవర్గం పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నిర్వ హణపరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరిం చాలని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన 9 అంశాలతో కూడిన వివరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పక్కాగా ఉండాలని, మార్పులు, చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో ఇంకనూ ఎక్కడైనా చిరునామాలు, అస్పష్టమైన ఫోటోలు ఉన్నట్లయితే అలాంటి వాటిని సవరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేరుకే నిఘా నేత్రాలు

- ముక్కుపిండి మరీ లక్షలు వెచ్చించిన వైనం



పనిచేయని సీసీ కెమెరాలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిఘానేత్రలు పేరుకే పరిమితమయ్యాయి. పద్మాజివాడి చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిఘానేత్రలు పని చేయడం లేదని దుకాణాదారులు ఆరోపిస్తున్నారు. పద్మాజివాడి గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకవర్గం తమ నుంచి బలవంతంగా ముక్కు పిండి మరి డబ్బులు వసూలు చేసి నిఘానేత్రలు ఏర్పాటు చేస్తామని పేరుకే పరిమితమైయ్యారని ఆరోపించారు. ఒక్కొక్క దుకాణం నుండి 2000 రూపాయల వరకు వసూలు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, కానీ వాటి పర్యవేక్షణ కరువై పనిచేయడం లేదనితెలిపారు. దుకాణ దారులనుండి లక్షలు వసూలు చేసిన లక్ష్యం నేరవేరని నిఘానేత్రలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పాలకవర్గం నిర్లక్ష్యానికి నిదర్శనమని బహటంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి నిఘా నేత్రాలు పనిచేసేలా మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

ఉన్నతలక్ష్యం ఏర్పరుచుకొని సాధించాలి

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్



మాట్లాడుతున్న హెచ్ఎం ప్రవీణ్‌కుమార్

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించి గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రధానోపాధ్యా యులు ప్రవీణ్ కుమార్ సూచించారు. పెద్ద కొడపగల్ మండలలోని కాటేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి మీద, హాజరు మెరుగుదల విద్యార్థుల ప్రవర్తన సమస్యల మీద పాఠశాల అభివృద్ధి తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ప్రగతి క్రమశిక్షణ బాగుండాలని ఉపాధ్యాయులు సూచిం చారు. అలాగే విద్యార్థుల ప్రతి ఒక్కరూ ప్రతిరోజు స్కూల్‌కు వచ్చేలా చూడాలని తల్లిదండ్రు లకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయులు ఎంతవరకు చదువు చెప్పారని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు తమ పిల్లలకి అడిగి తెలుసుకోవడమే కాకుండా ఉపాధ్యాయులతో పాటు పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారి తల్లిదండ్రులు కూడా మీ పిల్లాడు ఏం చదువుతున్నాడని ఒక్కసారి పరీక్షించాలని ఆ విధంగా పరీక్షిస్తే పిల్లలు చదువు చదివేందుకు ఆసక్తి ఎక్కువగా చూపుతారని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినందుకు దాడి

- మితిమీరిన మాచారెడ్డి ఎంపీపీ ఆగడాలు



వ్యవసాయక్షేత్రంలో కరెంట్‌మీటర్, బైక్ ధ్వంసం

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలం మంథని దేవుని పల్లి గ్రామానికి చెందిన మంథని రాజు ఇంటిపై మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావు తన అనుచరులతో దాడి చేయించాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. మంథని రాజు అతని పంట పొలం వద్ద కేబుల్ వైర్లు కట్ చేసి పంపు మోటార్లను ధ్వంసం చేసి అతని ఇంటిపై దాడి చేసి, అతని మోటార్ సైకిల్ ధ్వంసం చేయడంతో పాటు అతని ఇంటికి బయటి నుండి గడియ పెట్టి నానా హంగామా చేశారన్నారు. కేసు వాపస్ తీసుకోకపోతే నిన్ను ఇంట్లో వేసి తగలబెడతామని హెచ్చరించారని తెలిపారు. మంథని రాజు ఇంటికి వెళ్లిపరామర్శించి అతని వెంబటే తీసుకువెళ్లి ఇతనికి ప్రాణహాని ఉందని పోలీస్ కంప్లైంట్ ఇచ్చినట్టు తెలిపారు. ఎంపీపీ నర్సింగ్ రావు ద్వారా రాజుకు ప్రాణహాని ఉందని ఆయనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్టు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకుల దౌర్జన్యానికి పోలీసులు ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకోకుంటే రేపటినుండి గ్రామస్తులతో కలిసి ఈ విషయాన్ని మాజీ మంత్రి షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అతని శిక్షించే వరకు పోరాటం చేస్తామని అలాగే అతని క్వారీని సీజ్ చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

వరిసాగుపై అవగాహన



వరిసాగుపై అవగాహన కల్పిస్తున్న ఏఈవో

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని రత్నాపూర్, తిమ్మారెడ్డితండాలో బుధవారం ఏఈఓ రాజా గౌడ్ జొన్న, వరి నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. నారుమడి నుంచి నారు తీయడానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నారు తీసే మహిళలకు అవగాహన కల్పించారు. బాగా పెరిగిన నారు కొనలను తుంచి నాటు వేయాలని సూచించారు. ఆకు కొన చివరలో కాండం తొలిచే పురుగు, ఆకు ముడత రెక్కల పురుగులు గుడ్లు పెడతాయని ఆకు కొనలు త్రుంచి నాటు వేయడం వలన ఆ గుడ్లు నశించిపోతాయని, దీనివలన పురుగుల యొక్క ఉధృతిని తగ్గించవచ్చును అని తెలిపారు. అదేవిధంగా నాటు వేసేటప్పుడు రెండు మీటర్లకు 30 సెంటీ మీటర్ల కాలి బాటలు వదలాలని సూచించారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

ఎయిడ్స్ నివారణపై లింగంపేట్ మండలంలోని సజ్జనపల్లి గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు సర్పంచ్ పుట్టి పోచయ్య తెలిపారు. గ్రామంలో సేవాసంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పించి పలువురికి రక్తపరీక్షలు చేశారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కరుణ, ఓ ఆర్ ఎస్ డబ్ల్యూ మీన,హనుమంతు, ఆశ వర్కర్ మంజుల, పాల్గొన్నారు

నవతెలంగాణ
2
నిజామాబాద్
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

నాణ్యమైన పనులు చేపట్టాలి

• ఎంపీడీవో లక్ష్మణ్


మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్

నవతెలంగాణ-ధర్పల్లి

ఉపాధి హామీ పనుల్లో కూలీలకు పెంచడమే కాకుండా, జరుగుతున్న పనులు నాణ్యంగా చేపట్టాలని ఎంపిడిఓ లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో మండలంలోని గ్రామా కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో తీసుకున్న డిమాండ్ పనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు రానున్న మాసం టార్గెట్ పూర్తి అయ్యే విధంగా ,కూలీలను పెంచి, వారితో పనులు నాణ్యతగా చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటి టాక్సులను ప్రతి పంచాయతీ వంద శాతం వసూలు చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

• ఆర్డీఓ రాజ గౌడ్


మాట్లాడుతున్న ఆర్డీవో రాజగౌడ్

నవతెలంగాణ-బోధన్

బోధన్ డివిజన్లోని ఎస్సీ, ఎస్టీల ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని బోధన్ ఆర్డీవో రాజగౌడ్ సూచించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన బోధన్ డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన ఎస్సీ, ఎస్టీల సమస్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో బోధన్ ఎసిపి కిరణ్ కుమార్, న్యాయసేవా సంఘం సభ్యులు పద్మ సింగ్, డివిజన్ తహసీల్దారులు, పోలీస్ అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన


క్యాలెడర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర మండల ఇన్చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను గ్రామాల్లో అమలు గురించి వివరిస్తూ, దేశ సమైక్యతకు పాటుపడతామని అందరి తో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే వివిధ శాఖల అధికారుల కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి .ఎస్ అనిల్, ఐకెపి సిసి రాములు, జక్రాన్‌పల్లి యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గోపికృష్ణ, వ్యవసాయ అధికారి శివ, హెల్త్ సూపర్వైజర్ స్వరూప, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు రొడ్డ పద్మ, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి అనిత గౌడ్, గ్రామ కారోబర్ రోడ్డ యెసేప్, ఉపాధి హామీ అధికారి రోడ్డ భూషణ్, మాజీ సర్పంచ్ పి.తిరుపతిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించాలి

• ఇన్‌ఛార్జి ఏపిఎం భాస్కర్


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఏపిఎం భాస్కర్

నవతెలంగాణ-రెంజల్

డ్వాక్రా గ్రూప్ మహిళలు తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణాలను క్రమం తప్పకుండా చెల్లించాలని ఏపిఎం భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో తీసుకున్నా రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తూ తిరిగి రుణాలను తీసుకోవాలని ఆయన గ్రామ అధ్యక్షులకు సూచించారు. స్త్రీనిధి రుణాలను సక్రమంగా చెల్లించి తిరిగి రుణాలను పొందాలని ఆయన అన్నారు. ఎస్‌హెచ్‌జి లావాదేవీలపై ఆడిటింగ్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్‌పీఏ శాతం తగ్గించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం భాస్కర్, సిబి ఓ ఆడిటర్ మాధవరావు, సీసీలు శివకుమార్, రాజయ్య, కృష్ణ, సునీత, కంప్యూటర్ ఆపరేటర్ తో సినిమా, అకౌంటెంట్ శారద, సిఏలు గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

చదువుతోనే ప్రగతి సాధ్యం


విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

చదువుతోనే ప్రగతి సాధ్యమని, సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు చదువుపట్ల ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. బుణవారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని మానవతాసదన్ లో ఉన్న విద్యార్థులకు రూ. 25వేల విలువ గల టి షర్ట్స్, నోట్ పుస్తకాలు సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ సమాజంలో మానవతా దృక్పథం కల్గిన వారందరు అండగా ఉంటారని మానసికంగా ఎవరు కృంగిపోకుండా ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య, ఘన్ పూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, మానవతా సదన్ లైసనింగ్ అధికారి సుధాకర్ రావ్, నిర్వాహకులు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐ పాలసీ ఇచ్చి గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్



ఎన్ఆర్ఐ పాలసీ ఇచ్చి గల్ఫ్ బధితులను ఆదుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ అధ్యక్షులు బట్టు స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీకి ఎన్ ఆర్ ఐ పాలసీ ఇవ్వమని ఎన్ని సార్లు వేడుకున్న వాళ్లు ఒక్క గల్ఫ్ బాధితున్ని ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఎన్ఆర్ఐ పాలసీ ఇచ్చి గల్ఫ్ బాధితులకు అండగా నిలవాలని కోరారు.

శీతాకాలం..తస్మాత్ జాగ్రత్త

• పిల్లల్లో అనారోగ్య సమస్యలు



నవతెలంగాణ-ఆర్మూర్

చలికాలం వచ్చిందంటే చాలు ఉష్ణోగ్రతలు తగ్గి చలిగాలులు వీస్తాయి. దీంతో అనేక రకాల శ్వాసకోశ వ్యాధులు సంభవిస్తాయి. ప్రస్తుతం ఉదయం 9 గంటల వరకు చలి తగ్గడం లేదు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. అన్ని వయసులో వారు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవలసిన తరుణం ఇది. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్త అవసరం. శ్వాసకోస సమస్యలు ఉత్పన్నమయ్యే కాలం. వీటి నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లల్లో శీతాకాలంలో వచ్చే వాతావరణ మార్పుల వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. ఎక్కువగా నిమోనియా, అస్తమా ,స్వైన్ ఫ్లూ వ్యాధులు వస్తుంటాయి .ప్రధానంగా ఈ వ్యాధులు సోకిన చిన్నారుల్లో శ్వాసనాళాలు ముడుచుకుపోతాయి. వాటిలో కఫం చేరడం వల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. అయితే తల్లిపాలు తాగిన పిల్లల్లో ఈ సమస్య తక్కువగా ఉంటుంది. సంవత్సరం వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇస్తే వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధుల భారి నుంచి కొంతమేర ఉపశమనం కలుగుతుందని కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

న్యూమోనియా, అస్తమా, స్వైన్ ఫ్లూ రాకుండా...

శీతాకాలంలో గాలిలో తేమశాతం ఎక్కువ ఉండడంతో గాలిలో క్రిములు వైరస్ ఎక్కువగా సంచరిస్తాయి. ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తాయి. ఇవి చిన్నారులను ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. ఆగకుండా జ్వరం, ముక్కు వెంబడి నీరు కారుతుండడం, కళ్లు పసుపు రంగులోకి మారటం, మూత్రం పచ్చగా పడటం వంటివి కనపడితే స్వైన్ ఫ్లూ లక్షణాలుగా పరిగణించి వైద్యుడిని సంప్రదించాలి. స్వైన ఫ్లూ సోకకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. న్యూమోనియా, అస్తమా వంటి వ్యాధులు ఎక్కువగా వైరస్ బ్యాక్టీరియా రెండింటి వల్ల వ్యాప్తి చెందుతుంది. చిన్నారుల్లో మొదట జలుబుతో మొదలై దగ్గుగా మారి తద్వారా వ్యాధి తీవ్రత పెరుగుతుంది. పిల్లలతో బయటకు వెళ్ళినప్పుడు నోటికి ముక్కుకు అడ్డంగా మాస్కులను వాడేలా చూసుకోవాలి. ముఖ్యంగా చలికాలంలో రాత్రి ఎక్కువ దీంతో సూర్య రష్మి పిల్లలపై పాడే అవకాశం లేకపోవడంతో పిల్లలకు శీతాకాలంలో ఎండ తగిలేట్లు చూసుకోవాలి.

అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి..



చిన్న పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. పిల్లలను నిరంతరం తల్లులు పర్యవేక్షించాలి. వెచ్చటి దుస్తులు ధరించడం తో పాటు ఉదయం ఎండ వచ్చిన తర్వాతనే బయటకు తీసుకెళ్లడం మంచిది.

దాక్టర్ యు రాకేష్ కుమార్, శ్రీ బాలరాజ్ మెమోరియల్ హాస్పిటల్ ఆర్మూర్

అప్రమత్తతే చిన్నారుల ఆరోగ్యానికి రక్ష...



చలికాలంలో పిల్లలకు వచ్చే వ్యాధులపట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. శీతాకాలంలో చిన్న పిల్లలకు వ్యాధులు సోకే అవకాశం ఉంటుంది. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలి. జలుబు, జ్వరం, దగ్గు, మూత్రం పచ్చగా పడేటప్పుడు అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్ను సంప్రదించాలి.

దాక్టర్ బి తేజస్వి, చిన్న పిల్లల వైద్య నిపుణులు, లాలన పిల్లల హాస్పిటల్, ఆర్మూర్

తీసుకోవలసిన జాగ్రత్తలు..

పాఠశాలలకు వెళ్లే పిల్లలని ఉదయం 6 గంటలకి నిద్ర లేపుతాం. నిద్ర లేచిన వెంటనే బయట కురిసే మంచులోకి వెళ్లకుండా చూడాలి. పిల్లలను వేడి నీటితో మాత్రమే స్నానం చేయించాలి. కాచి చల్లార్చిన నీటిని తాగించాలి ఆహారం తినేసాక గోరు వెచ్చని నీటిలో ఉప్పు వేసి పుక్కిలిస్తే గొంతులో ఎటువంటి ఇబ్బందులు ఉండవు. దాల్చిన చెక్కను మెంతులతో కలిపిన ద్రవం రోజు ఒకటి రెండు స్పూన్లు తాగిస్తే జలుబుకు దూరంగా ఉండవచ్చు. ద్రాక్ష, నిమ్మ, ఆరేంజ్ వంటి పిల్లలకు అందిస్తే విటమిన్ సి అందుతుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. పిల్లలు సంచరించే ప్రాంతంలో దుమ్ము ధూళి లేకుండా శుభ్రంగా ఉంచాలి. పెంపుడు జంతువులను ఇంట్లో ఉంచవద్దు. బొద్దింకలు, ఎలుకలు వంటివి సంచరించకుండా ఉండేలా చూసుకోవాలి.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

• ఎంపీపీ రజని కిషోర్


మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ-రెంజల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన అవసరమని ఎంపీపీ రజిని కిషోర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన రెంజల్ రైతు వేదికలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. సర్పంచ్ ఎంఎస్ రమేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 శాఖల అంశాలకు సంబంధించిన పథకాల గురించి ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, డాక్టర్ ప్రమోదిత, కెనరా బ్యాంక్ మేనేజర్ సంతోష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్, గ్రామ కార్యదర్శి రాజేందర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, ఇన్చార్జి ఏపిఎం భాస్కర్, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ గ్రామంలో..

మండలంలోని అంబేద్కర్ గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించి స్థానిక ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుర భాయ్, ఎంపీ ఓ గౌసుద్దీన్, డాక్టర్ ప్రమోదిత, స్థానిక డీలర్ వీర ప్రతాప్, స్థానిక నాయకులు వసంత్ కామ్లే, ఉద్దాస్, మోహన్, దత్తు, గ్రామ కార్యదర్శి సునీల్ యాదవ్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

దేశవ్యాప్తంగా కరోనా కేసులు రోజు రోజుకు పెరుగుతున్నందున ఏర్గట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.చలి కాలంలో కరోనా తీవ్రత ఎక్కువగా ఉంటుంది కావున మాస్కులు ధరించి బయటకు వెళ్ళాలని కోరారు. ఒంట్లో వణుకు, కండరాల నొప్పి, తలనొప్పి, జలుబు, జ్వరం ఇతర లక్షణాలు ఉంటే వైద్య సిబ్బందికి తెలియజేయాలని అన్నారు.

స్టూడెంట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించాలి

• బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహిస్తున్న స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కళాశాల అధ్యాపకులకు సూచించారు. బుధవారం ప్రభుత్వ జూనియక్ కళాశాలలో స్టూడెంట్స్ ఫెస్టివల్ కార్యక్రమం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోధన్ సమీప ప్రాంతాల విద్యార్థులు ఇందులో భాగం కావాలని సూచించారు. కళాశాలలో స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఫుడ్ మేళా, స్పేస్లీ, హెూలోగ్రామ్, మెడికల్ చెకప్, మాక్ పోలింగ్ వంటి కార్యక్రమాలు లైబ్రరీ, పుస్తక ప్రదర్శన ఉంటాయని తెలిపారు. కావున బోధన్ పరిసర ప్రాంతాల విద్యార్థులు కార్యక్రమాలకు హాజరయి విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

మూడు విప్లవ పార్టీల

మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న ప్రజా పంథా నాయకులు

మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు అన్నారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ప్రభాకర్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవరాం మాట్లాడుతూ.. సిపిఐఎంఎల్ ప్రజా పంథా పార్టీ విప్లవ, ప్రజా రాజకీయ పార్టీ. ఈ దేశంలో సమసమాజం, నూతన ప్రజాస్వామిక సోషలిస్టు రాజ్యం కావాలనే ఆశయంతో పనిచేస్తున్న పార్టీ అని అన్నారు. మతోన్మాదానికి ఫాసిజానికి, నిరంకుశత్వానికి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ అని తెలిపారు. లౌకిక, ప్రజస్వామిక ,పౌరహక్కులకై గొంతు విప్పుతున్న పార్టీ, కార్మిక,కర్షక,విద్యార్థి ,ప్రజలదైనందిన సమస్యలపై అందరిని కలుపుకొని నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ అని అన్నారు. భూమి, నిరుద్యోగ, వ్యవసాయ కూలీలు, ఆదివాసీ, దళిత వెనుకబడిన మైనారిటీ వర్గాలపై జరిగే దోపిడీ ,అణచివేతకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. విప్లవోద్యమ నిర్మాణంలో ముడు విప్లవ పార్టీలు ఒకే పార్టీగా విలీనం కాబోతున్నాయని తెలిపారు. 14 రాష్ట్రాలలో వివిధ స్థాయిల్లో పని చేసే పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇనిషియేటివ్ మరియు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కలిసి ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయని అన్నారు. ఈ యూనిటీ మహాసభ 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరగాలని నిర్ణయించినట్లు చెప్పారు. మార్చి 3న మహా ప్రదర్శన బహిరంగ సభను 300 మంది ప్రతినిధులతో యూనిటీ కాన్ఫరెన్స్ జరుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 22న జిల్లా జనరల్ బాడీ సమావేశం ఉంటుందని అన్నారు. ఈ సభల విజయవంతానికి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు. సమావేశంలో డివిజన్ నాయకులు యం ముత్తేన్న సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ సబ్ డివిజన్ నాయకులు గంగన్న, యు రాజన్న, దుర్గా ప్రసాద్ అనిల్ కుమార్, నిఖిల్ ,అరవింద్ ,డి నిఖిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కి గౌడ్‌ను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలి


మాట్లాడుతున్న యువజన నాయకులు

నవతెలంగాణ-బోధన్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి రాహుల్ గాంధీకి వీర విధేయులుగా ఉన్న మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌ను ప్రభుత్వం మంత్రివర్గంలో తీసుకోవాలని మధుయాష్కి అనుచరులు డి. వి. సంతోష్ కుమార్ యువజన నాయకులు బోయి వెంకటేష్, దియావత్ పరుశురాం , లోకేష్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఊటిపల్లి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు పార్టీ పటిష్టతకోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో శ్రమించారని అన్నారు. మధు యాష్కిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించి రాష్ట్ర హెూం శాఖ మంత్రి పదవి భాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ - మెయిల్ , ట్విట్టర్ వేదికల ద్వారా వారు విన్నవించారు.

జీపికి 10శాతం భూమిని ఇప్పించాలి

• ఎంపిడివోకు, వార్డు సభ్యులకు వినతి


వినతి పత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

న్యాయపరంగా వేసిన వెంచర్ల నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన 10శాతం భూమిని గ్రామ పంచాయతీకి ఇప్పించే విధంగా చుడాలని కోరుతూ ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు నాయక్ కు ఇందల్‌వాయి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బుధవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామం లోని గ్రామ పంచాయతీకి సంబంధించిన గిఫ్ట్ భూమిని ఉపసర్పంచ్ రాజేందర్ తన పేరు నుండి గ్రామ పంచాయతీపై రిజిస్ట్రేషన్ చేపించే విధంగా చుడాలని వివరించారు. ఈ మధ్యకాలంలో గ్రామంలో వెంచర్లు వేసిన వారు గ్రామ పంచాయతీకి 10 శాతం భూమి న్యాయపరంగా ఇవ్వాల్సిన స్థలాన్ని ఎవరు కూడా అందజేయలేదని, ఇదే విషయాన్ని అడిగితే గ్రామ ఉప సర్పంచ్ రాజేందర్ భూమి ఇచ్చిన తర్వాతే మేము ఇస్తామని వారు చెప్పడం జరుగుతుందని అన్నారు. వేంటనే అదికారులు జోక్యం చేసుకుని ఉప సర్పంచ్ రాజేందర్ తన వెంచర్ కి సంబంధించి10శాతం గ్రామపంచాయతీకి కేటాయించి గ్రామ పంచాయతీకి రావలసిన పది పర్సెంట్ భూమిని తొందరగా ఇవ్వాల్సిందిగా కోరారు.

26న ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

• సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 26 న జరిగే సిపిఐ 99వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా సిపిఐ జెండాల ఆవిష్కరణ చేద్దాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర, పట్టణ, మండల, గ్రామ స్థాయిలలో సిపిఐ అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా సభలు నిర్వహించాలని సిపిఐ నాయకత్వానికి పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. ఆనాటినుండి దున్నే వారికి భూమి కావాలని బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం కార్మిక,కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదీ అని అన్నారు. ఆవిర్భావ వేడుకల సందర్భంగా అన్ని శాఖల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని మండల, గ్రామస్థాయి నాయకులను కోరారు. వేడుకల్లో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, నాయకులు బి .అనిల్, జి.రమేష్,రాధా కుమార్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై అవగాహన

• పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు అందజేత


విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోట్ గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు బ్యాంకు సేవలపైన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్పిహెచ్ఎస్ కలిగోట్ పాఠశాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంకు సేవలు, విధులు, బాధ్యతలు, ప్రభుత్వ పథకాల గురించి సవివరంగా బ్యాంక్ మేనేజర్ పృథ్వీరాజ్ వివరించారు. బ్యాంకు పథకాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు మ్యాజిక్ ప్రదర్శన ద్వారా చిదంబరేష్ వివరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను బ్యాంకు మేనేజర్ బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమచారి, స్కూల్ చైర్మన్ సత్యనారాయణ వి డి సి మెంబర్స్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు

సత్యశోధక్ విద్యార్థి ఎంపిక


వవవవవ

నవతెలంగాణ-సిరికొండ

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 21 నుండి 23 వరకు జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 సాఫ్ట్ బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన యస్. సిద్దార్థ గత నెల 10న ఆర్మూర్‌లో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న డిగ్రీ, పీజీ పరీక్షలు


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి అరుణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని యూజీ, పీజీ పరీక్షలను బుధవారం తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ ఆరతి, అడిషనల్ కంట్రోలర్ బి.సాయిలు యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సెంటర్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కంట్రోలర్ మాట్లాడుతూ యూజీ ఐదవ సెమిస్టర్ రెగ్యులర్, ఆరవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 9,797 మంది పరీక్ష ఫీజు చెల్లించినప్పటికీ ఇందులో పరీక్షకు హాజరైన వారి సంఖ్య 9164 మంది విద్యార్థులు మాత్రమే. 633 మంది విద్యార్థులు గైరాజరు అయ్యారని తెలిపారు. యూజీ మధ్యాహ్నం జరిగిన ఒకటవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 8356 మంది విద్యార్థులు ఫీజు చెల్లించినప్పటికీ ఇందులో పరీక్షకు హాజరైన వారి సంఖ్య 7578 మంది విద్యార్థులు కాగా ఇందులో నలుగురిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైంది. 778 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏ మూడవ సెమిస్టర్, రెగ్యులర్ ఐఎంబిఏ తొమ్మిద సెమిస్టర్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 538 మంది ఫీజు చెల్లించినప్పటికీ ఇందులో పరీక్షకు హాజరైన వారి సంఖ్య 507 మాత్రమేనన్నారు. 31 మంది విద్యార్థులు గైరాజరయ్యారని పరీక్షల నియంత్రణ అధికారిని తెలిపారు.

అంగన్‌వాడీలకు యూనిఫామ్ అందజేత

నవతెలంగాణ-మద్నూర్


యూనిఫామ్ అందజేస్తున్న బీడబ్ల్యూవో బాబయ్య

మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీలకు యూనిఫాంలు అందజేశారు. అంతకుముందు బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాల పరిధిలోని అంగన్‌వాడీలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా అధికారి బీడబ్ల్యూవో బాబయ్య హాజరై మాట్లాడి యూనిఫామ్‌లు అందజేశారు. కేంద్రాల్లో బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహారం పంపిణీ చేపట్టాలని ఎస్ఎస్ఎఫ్‌పి కోఆర్డినేటర్ ప్రసాద్ అంగన్‌వాడీలకు సూచించారు. కార్యక్రమం లో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునంద, సెక్టార్ సూపర్‌వైజర్‌లు దేవ కరుణ, కవిత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలి సస్పెన్షన్ అక్రమం

- వెంటనే విధుల్లోకి తీసుకోవాలి : టీడీఎఫ్ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మోపాల్ మండలం బోర్గాం(పి) ప్రైమరీ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ధనలక్ష్మి సస్పెన్షన్ అక్రమమని, వెంటనే ఎత్తివేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలయ్య ప్రధాన కార్యదర్శి రాజన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల 7న స్కూళ్లో మధ్యాహ్న భోజనం కలుషితానికి బాధ్యులను చేస్తూ ఆమెను సస్పెండ్ చేశారని, ఆ రోజు పాఠశాల నిర్వహణలో సదరు ప్రధానోపాధ్యాయు రాలు లేరని పేర్కొన్నారు. టీసీ మీటింగ్ ఉన్నందున సహోపాధ్యాయునికి ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చి కాంప్లెక్స్ పాఠశాల జెడ్పిహెచ్ఎస్ బోర్గాం(పి) వెళ్లినట్టు తెలిపారు. అదే రోజు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా.. బాధ్యులను చేస్తూ మండల విద్యాశాఖ అధికారి నివేదికను పేర్కొంటూ ఆమెను జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. కావున విధినిర్వహణలో లేని ప్రధానోపాధ్యాయురాలి సస్పెన్షన్ సరైంది కాదని, ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ పక్షాన డీఈవోను కోరారు.


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

మహిళల భద్రతకూడా ముఖ్యం

- మహాలక్ష్మి పథకానికి అపూర్వ స్పందన లభిస్తుంది
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- వరుస సెలవుల నేపథ్యంలో రద్దీ పెరిగే అవకాశం

నవతెలంగాణ-కామారెడ్డి

మహాలక్ష్మి పథకానికి మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గతంలో ప్రతిరోజు ఒక లక్షా 20 వేల మంది వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తుండగా ఈ నెల 9 నుండి ప్రారంభమైన మహాలక్ష్మి పథకం వల్ల ఆ సంఖ్య ఈనెల పూర్తయ్యే వరకు సుమారు రెండు లక్షల వరకు పెరుగుతోందని, ప్రస్తుతం ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికుల ఆక్యుపెన్సీ 63 శాతం ఉందని అన్నారు. బుధవారం కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మహిళలతో రద్దీగా కిటకిటలాడుతున్న ప్రయాణ ప్రాంగణాన్ని, ప్లాట్ ఫారాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థినిలకు మండల, జిల్లా కేంద్రాలకు బస్ లలో ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వరుస సెలవులు వస్తున్న నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. కాగా రద్దీ ఎంతో సునిశితమైన అంశమని బస్సు డ్రైవర్లు, కండక్టర్లు ఒత్తిడులను సమన్వయంతో అధిగమించాలన్నారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం కొనసాగించేలా వారికి సహకరించాలని కలెక్టర్లకు సూచించారు. అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల భద్రతకు తగు ఏర్పాట్లు చేయాలని, రద్దీకి అనుకుగుణంగా అవసరమైతే పోలీస్ రక్షణ కల్పిస్తామని, ప్లాట్ ఫారాలు శుభ్రంగా ఉంచాలన్నారు. వారికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరకు సూచించగా మంచినీటి సౌకర్యం, పెయిడ్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయని, అదనంగా ఉచిత టాయిలెట్ బ్లాక్స్, డ్రైనేజి ఏర్పాటు చేయవలసి ఉందని తెలుపగా మునిసిపల్ అధికారుల ద్వారా పనులు చేయిస్తానని తెలిపారు. జీరో టికెట్ ఇస్తున్న విధానాన్ని కండక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ అధికారులు అందిస్తున్న సేవలు, ఉచిత ప్రయాణం పై మహిళా ప్రయాణికులను అభిప్రాయం అడుగగా పల్లె వెలుగు బస్సులతో పాటు ఎక్స్ ప్రెస్ బస్సుల సంఖ్య పెంచితె బాగుంటుందని తెలిపారు.

ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తరువాత ఆర్టీసీ బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయని, మధ్యాన్నం 12 నుండి రాత్రి 7 గంటల వరకు రద్దీ ఎక్కువగా ఉంటున్నదని అన్నారు. ఈ నెల 9 నుండి 19 వరకు కామారెడ్డి డిపో నుండి 6,82,887 మంది ప్రయాణికులు ప్రయాణించగా అందులో మహిళలే 4,29,812 మంది ఉన్నారని, సరాసరి 63 శాతం ఆకుపెన్సీ వారితో నిండిపోతున్నదని, 37 శాతం పురుషులుంటున్నారని అన్నారు. మొదటి రోజు 30 శాతం, రెండవ రోజు 57 శాతం వినియోగించుకోగా, ఆ తరువాత ప్రతిరోజు 65 నుండి 68 శాతం మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించు కుంటున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



భక్తుల నుంచి దోపిడీ..

మురుగు కాలువలనుంచి దుర్వాసన మరుగుదొడ్ల, ధర్మశాలల, తాగునీటి, అధిక ధరలు లాంటి సమస్యలలతో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏటా ఇక్కట్లే ఎదుర్కొంటున్నారు. దర్గా వద్ద హుండీలో అధిక డబ్బులు చెలిస్తేనే దర్శనం, ప్రవేట్ వ్యక్తులు ఇదే ఆసరాగా చేసుకొని గదులను(ఒక రూమ్) వేయి నుంచి రెండు వేయిల వరకు అద్దెకు ఇవ్వటంతో భక్తులకు ఇబ్బందిగానే ఉంది. బడాపహాడ్ అంటే ఈ మధ్య కాలంలో అమ్మో అనే పరిస్థితికి వక్ఫ్‌బోర్డు అధికారులు తీసుకొస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నామ మాత్రంగా ఖర్చులు చేసి రూ.5లక్షల ఖర్చును 15 లక్షలు సరిపోలేదని పావులా ఖర్చు చేసి బారానా అయిందని కూడా అధికారులు బుకాయిస్తారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా వక్ఫ్‌బోర్డు అధికారులు బడాపహాడ్‌లో భక్తులకు సౌకర్యాలు కల్పించి, దోపిడీ అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

పెద్దగుట్ట ఉర్సు ఉత్సవాలకు
నిధులెంత..? ఖర్చు ఎంత..?

- ఉర్సు ఉత్సవాలంటేనే బడాదోపిడీ
- ప్రతి ఏటా రూ.15లక్షల నిధులు మంజూరు
- ఖర్చులు చెప్పని వక్ఫ్‌బోర్డు అధికారులు
- భక్తులకు సౌకర్యాలు నిల్

నవతెలంగాణ-వర్ని

పెద్ద గుట్ట (బడపహాడ్) తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు, హిందువులకు, సిక్కులకు పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరు పొందింది. ఈ దర్గా వర్ని మండలం జాలాల్‌పూర్ గ్రామం శివారులో ఉంది. ఇక్కడ ప్రతి ఏటా ఉర్సు అనగా బాబా షాదుల్లకు (చందాలు) ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఇందులో భాగంగా వచ్చే ఏడాది 2024 జనవరి మాసం 24వ తేదీన ఉర్సు ఉత్సవాలు జరుగబోతున్నాయి.

వక్ఫ్ బోర్డు నుంచి ఉత్సవాలకు రూ.15 లక్షలు

ఈ దర్గా వద్ద జరిగే ఉర్సు ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అదే సమయంలో మొక్కులు కూడా చెల్లిస్తారు. ఇక్కడకు వచ్చే భక్తులకు మూడు రోజుల పాటు వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఉండటానికి ధర్మశాలలు నిర్మాణం చేయాడానికి, మరమ్మతులు చేపట్టడానికి, రెండు రోజుల పాటు అన్నదానం, ఫకీర్లకు ప్రత్యేక నివాసం ఉండడానికి గదులకు సున్నం (రంగులు) విద్యుత్‌దీపాలు, దర్గాపైకి వెళ్లడానికి మెట్ల మరమ్మత్తులు చేయడానికి ప్రతి ఏటా రూ.15లక్షల వక్ఫ్‌బోర్డు నిధులను మంజూరు చేస్తుంది. ఈ నిధులు ఎలా.. ఎంత ఖర్చు అయ్యాయి అనేది కూడా లెక్క మండల రెవెన్యూ, వక్ఫ్‌బోర్డు కమిటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశంలో చెప్పవలసి ఉంటుంది. కానీ ఇక్కడ వక్ఫ్‌బోర్డు అధికారులు కుమ్మక్కై నిధుల ఖర్చుల లెక్క చెప్పక, భక్తులకు అరకొర వసతులు కల్పించి మిగిలిన డబ్బులు అధికారులే జేబులు నింపుకొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. గత మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయంలో వక్‌బోర్డు అధికారులు, కాంట్రాక్టర్లకు మంచి సౌకర్యాలు కల్పించాలని, దర్గా వద్ద దోపిడీ జరగకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపినప్పటికీ పెడనపెడుతున్నారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్ద కొడపగల్ మండలంలోని జగన్నాథ్ పల్లి గేటు వద్ద జాతీయ రహదారి161పై ఎస్ఐ కొనారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహన దారులు తప్పకుండ తమ పాత చాలాన్లు కట్టుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనదారులు ప్రయాణం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని అన్నారు. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసే సమయంలో వాహనదారులు హెల్మెట్ తప్పక దరించుకోవలని సూచించారు.

3 రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు


మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్

నవతెలంగాణ-బోధన్

క్రైస్తవ మతం శాంతి, అహింసకు పునాదని చరిత్ర చెప్పుతుందని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం తరపున నిర్వహించిన క్రిస్మస్ వేడుకలను ఆయన కేక్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 3 రోజులుగా క్రిస్మస్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్నది క్రైస్తవమన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తరపున క్రిస్మస్ వేడుకలకు అన్ని రకాల సహాయ, సౌకర్యాలను అందిస్తామన్నారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలు క్రీస్తు పుట్టుక ఆయన ఇచ్చిన సందేశాన్ని సభికులకు వివరించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలు అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, తహసీల్దార్లు గంగాధర్, మల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో పర్బన్న, పట్టణ సీఐ వీరయ్య, క్రిస్టియన్ కమిటీ అధ్యక్షులు అంతయ్య చౌదరి, థామసయ్య, విన్సెంట్, వినయ్ ప్రసాద్, అనిల్‌కుమార్, దేవదాస్, తిమోతి రాజు, ఏసుదాస్, ప్రసాద్, జ్యోతి రాజ్, దీన్ దయాల్, ఎడ్వర్డ్, రమేష్, ఆనంద్, సుధాకర్, జ్యోతి ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల తహసీల్దార్లతో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మతి చెందిన ఓటర్ల వివరాలను మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఒక వ్యక్తి పేరు రెండు చోట్ల ఉంటే.. ఆ వివరాలు సేకరించి వారికి నోటీసులు అందజేసి ఒకచోటే జాబితాలో పేరు ఉండే విధంగా చూడాలని తెలిపారు. 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. మతి చెందిన వారి పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని చెప్పారు. ఓటు హక్కు కలిగి ఉండి ఇతర ప్రాంతాలకు వెళితే వారికి నోటీసులు ఇచ్చి తొలగించాలని సూచించారు. ధరణిలో పెండింగ్ ఫైల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఏవో మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.



లక్ష్మీ కాలువకు నీటి విడుదల

నవతెలంగాణ-ముప్కాల్

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువల్లో ఒకటైన లక్ష్మీ కాలువకు 50 క్యూసెక్కుల నీటిని ముప్కాల్ ఎంపీపీ సామ పద్మ వెంకట్‌రెడ్డి అధికారులతో కలిసి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. వారా బంధి ప్రకారం కాలువ ద్వారా నీటి విడుదల చేయనున్నట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. యాసంగి సాగుకు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ముప్కాల్ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఎంపీటీసీ సభ్యులు నాయకుడు పద్మ కిషన్, వేంపల్లి ఉపసర్పంచ్ జక్క గంగాధర్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాబు

విద్యార్థి, నిరుద్యోగుల
పోరాట ఫలితమే బీఆర్ఎస్ పతనం

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాబు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, నిరుద్యోగులు చేసిన పోరాటాల ఫలితం గానే బీఆర్ఎస్ ప్రభుత్వం పతనమైందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాబు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరుల సమా వేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని భావించిన నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని, ఉద్యోగాలను భర్తీ చేయకుం డా నిరుద్యోగుల కన్నీళ్లకు కారణమైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినట్టు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మ కముందని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.3500కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలని, యూనివర్సిటీలలో అధ్యాప కుల నియామకాన్ని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తొందరగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 61 ఏండ్లకు గత ప్రభుత్వం పెంచిందని, దీనివల్ల నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, వయోపరి మితి విషయాన్ని సైతం సమీక్షించాలని సీఎంను కోరారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, రాజు, నవీన్, స్వప్న, సరిత, సరస్వతి, నవనీత్, అశ్వక్‌పాల్గొన్నారు.

వరి నారుమడిలో
సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-బాల్కొండ



ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండడం, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా వరి నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం వరి క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత కారణంగా పోషకాల లభ్యత తగ్గిపోయి పైరు ఎర్రబడుతుందన్నారు. ఎదుగుదల ఆగిపోతుందని నివారణకు 19.19.19 ఐదు గ్రాములు. లీటర్ నీటికి సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని పిచికారి చేసుకోవాలన్నారు. యాసంగిలో కనిష్ట ఉష్ణోగ్రతల కారణంగా పైరులో జింకు లోపం ఏర్పడి ఆకులపై తుప్పు పట్టిన ఇటుక రంగు మచ్చలు ఏర్పడతాయని తెలిపారు. దీని నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రాముల ద్రావణాన్ని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పైరులో అగ్గి తెగులు గమనించినట్లు అయితే నివారణకు ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మోగి పురుగు నివారణకు నారుమడిలో నారు తీసే వారం ముందు ఎకరానికి సరిపడే నారుకు ఒక కిలో త్రీజీ కార్బోఫ్యురాన్ గుళికలు చల్లాలని తెలిపారు. యాసంగి వరిలో జింకు లోపం ప్రధానంగా ఏర్పడుతుందని, కావున దీని నివారణకు 10కిలోల జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దుక్కిలో వేసుకొని వరి నాట్లు వెయ్యాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఈఓ రుచిత, రైతులు తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించాలి


మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ రేఖ

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రేఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమంపై బీయల్‌వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రేఖ మాట్లాడుతూ ప్రతి గ్రామం లో నూతన ఓటరు నమోదు కార్యక్రమన్ని జనవరి 1 వ తేది వరకు ఓటరు నమోదు దరఖాస్తు లు ఫారం - 6 ద్వారా స్వీకరించాలని, చనిపోయిన ఓటరు వివరాలు ఫారం 7 ద్వారా తీసుకోవాలన్నారు. ఫారం 8 ద్వారా ఓటరు పేర్లు, అడ్రస్ మార్పులకు దరఖాస్తులు తీసుకొని ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ స్వరూప, ఆర్ఐ మహేందర్, బీయల్‌వోలు పాల్గొన్నారు.

50 మందికి 'ఉపాధి' కల్పించాలి

- నర్సరీల్లో మొక్కల విత్తనాలు నాటాలి
- జిల్లా డిఆర్డిఏ పీడి సాయన్న


పనులను పరిశీలిస్తున్న సాయన్న

నవతెలంగాణ-లింగంపేట్

ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి కింద 50 మంది కూలీలకు పని కల్పించాలని జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పీడీ సాయన్న క్షేత్ర సహాయకులకు సూచించారు. బుధవారం లింగంపేట్ మండలంలో ముస్తాపూర్ ఎల్లారం గాంధీనగర్ గ్రామాలలో కొనసాగుతున్న పార్కులేషన్ ట్యాంకు పూడికత పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ముస్తాపూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి టిఏలకు క్షేత్ర సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు గ్రామపంచాయతీ పరిధిలో 50 మంది కూలీలకు పని కల్పించాలని ఆయన ఆదేశించారు. కూలీల శాతం పెంచాలన్నారు. పార్కులేషన్ ట్యాంకు పూడికత పనుల వలన నీళ్లు నిలువ ఉంటాయన్నారు. ప్రతిరోజు క్షేత్ర సేవకులు నర్సరీలలో పరిశీలించాలన్నారు. నర్సరీలో రానున్న హరితహారం గాను వివిధ రకాల మొక్కలకు సంబంధించినటు వంటి విత్తనాలు నాటాలన్నారు. రానున్న హరితహారం గాను మొక్కలు సిద్ధం చేయాలన్నారు. క్షేత్ర సహాయకులు బాధ్యతతో పని చేయాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రదేశంలోకి వెళ్లి పర్యవేక్షించాలన్నారు. కొలతల్లో వ్యత్యాసం రాకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ గరీబునిస బేగం, ఏపీవో అన్నపూర్ణ, ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, ఎంపీఓ ప్రభాకర్ చారి, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్ర సహాయకులు తదితరులు ఉన్నారు.

కాలేజీ బయటి విద్యార్థుల గుర్తింపు

నవతెలంగాణ-లింగంపేట్



కాలేజీకి దూరమైన ఇద్దరు విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్టు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. లింగంపేట్ మండలంలోని పర్మళ్ల గ్రామంలో విద్యాశాఖ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు బడిబయట పిల్లల కోసం బుధవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అర్ధాంతరంగా చదువు మానేసిన ఇద్దరు విద్యార్థులను గుర్తించారు. వారి తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతను తెలియజేసి కౌన్సెలింగ్ ఇచ్చి ఓపెన్ ఇంటర్‌లో చేర్పించారు.

కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు

- కాంగ్రెస్ నాయకులతో మంత్రి సీతక్క

నవతెలంగాణ-లింగంపేట్


మంత్రి సీతక్కను సన్మానిస్తున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతికార్యకర్తకు గుర్తింపు వస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ములుగు సీతక్క తెలిపారు. హైదరాబాద్‌లో మంత్రిని బుధవారం లింగంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో 6గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామని నాయకులకు భరోసా ఇచ్చారు. పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్, నాయకులు షేఫీ, షాయిల్, జొన్నల రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
గురువారం డిసెంబర్ 21, 2023 www.navatelangana.com

సద్దుమణిగిన వివాదం


మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్

కొన్ని నెలల నుండి వేల్పూర్ మండల కేంద్రంలోని వీడిసి సభ్యుల, మైనారిటీల స్థల విషయమై నెలకొన్న వివాదం సద్దమనిగింది.. రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్ సమక్షంలో బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఇరువర్గాల వారు హద్దులు నిర్ణయించుకొని, ఎటువంటి అభ్యంతరాలు లేవని సంతకాలు చేశారు. కాగా గత శుక్రవారం ఇరు వర్గాల వివాదాలపై డిపిఓ జయసుధ, ఏసిపి జగదీష్ చందర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ,రోడ్లు భవనాల శాఖ డి ఈ నాందేవ్, రూరల్ సీఐ గోవర్ధన్ రెడ్డి ల సమక్షంలో ఇరు వర్గాలతో సమావేశం నిర్వహించినట్టు ఆర్డిఓ తెలిపారు.

ఉచిత ఆరోగ్య శిబిరం


శిబిరంలో పాల్గొన్న వైద్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

జలాల్పూర్ గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ నిజామాబాద్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు సైదుల్ గణేష్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. తుపాకుల సురేష్ గౌడ్, శంకుర్ అశోక్, షైక్ షాదుల్లా వెంకట్ రెడ్డి, మధు, నందిగామ లక్ష్మణ్, కడమంచి సతీష్, హేమంత్, రాజేశ్వర్, నీరడి రవీందర్, గ్రామ అభివృద్ధి కమిటీ, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్‌తో ఉపాధి



మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టైలరింగ్ తో జీవనోపాధి పొందవచ్చని ప్రతి ఒక్కరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం డిడిఎం నాబార్డ్ నిజామాబాద్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.బుధవారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్‌పూర్ శివారులోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో మహిళలకు ఉచిత టైలరింగ్ బ్యాచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శిక్షణలో బాగా నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. నాబార్డ్ సంస్థ విశిష్టత గురించి, సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, రామకృష్ణ, రంజిత్, నవీన్, అర్చన, నర్మదా, బ్యాంకు పిఓలు టైలరింగ్, బ్యూటీ పార్లర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజమల్లు కుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ నాయకులు రాజమల్లు కుటుంబానికి అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ భరోసా ఇచ్చారు. రాజమల్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని ఇందల్ వాయి మండలంలోని చంద్రయాన్ పల్లిలో బుధవారం ఆయన పరామర్శించారు. కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని దైర్యంగా ఉండాలని సూచించారు. బాజిరెడ్డి గోవర్ధన్ వెంట ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్, సిహెచ్ దాస్,బిఆర్ఎస్ రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, సీనియర్ నాయకులు అరటి రఘు, కిష్టయ్య , నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఏ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్

కార్యకర్తలకు అనుక్షణం అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. బుధవారం బాజిరెడ్డి స్వగృహంలో నియోజకవర్గ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఓటమికి గల కారణాలు, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎలా సత్తా చాటాలనే దానిపైన నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ఓటమికి గల కారణాలను కార్యకర్తల నుంచి అడిగి తెలుసుకున్నారు. కొందరు కార్యకర్తలు మాట్లాడుతూ మనలో కార్యకర్తలే కొందరు వెన్నుపోటు పొడిచారని అటువంటి వారి వల్లనే ఓడిపోయామని బాజిరెడ్డి గోవర్ధన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు నిజాయితీగల కార్యకర్తలు వందమంది ఉన్నా చాలని కొందరు నాయకులు చెప్పారు. మరికొందరు నాయకులు ఓటమికి గల కారణాలు తెలుపుతూ దళిత బంధువల్ల, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వల్ల కూడా చాలా ఇబ్బంది పడ్డామని అన్నారు. దళిత బంధువు ఒక గ్రామంలో ఒకరికి ఇవ్వడం వల్ల మిగతా వారు వ్యతిరేకంగా ఉండడం ఓటమికి కారణమని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ కూడా రాలేవని దానితో కొందరు నిరుత్సాహపడ్డారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు వారు ఆకర్షితులయ్యారే తప్ప కాంగ్రెస్ పైన ప్రేమ లేదని, ప్రతి ఒక్కరికి బాజిరెడ్డి గోవర్ధన్ పైన అభిమానం ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రాజకీయ జీవితంలో గెలుపోవటములు సహజమని, ప్రతి నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలు కలిసి ఉన్నారని కార్యకర్తలను ఎప్పుడు బిడ్డల్లాగానే చూస్తానని మనోధైర్యం నింపారు. ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అయ్యే విధంగా చూడాలని, ఎప్పటిలాగే ప్రజల కష్టమొచ్చిన ముందంజలో మనం ఉండాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికల్లోను సత్తా చాటాలని అన్నారు. పదవిలో ఉన్నా. లేకున్నా ప్రజల కష్టమొస్తే ఇంటికి రావచ్చని ఎప్పటిలాగే మీ బాజిరెడ్డి గోవర్ధన్ నిరంతరం మీకోసం అందుబాటులో ఉంటాడని అన్నారు. కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ ,జడ్పిటిసిలు కమలా నరేష్ ,సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీపీలత కన్నీరం ఇన్ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు నిమ్మల మోహన్ రెడ్డి, ఉమాపతిరావు మరియు నాయకుల మోచ్చా శ్రీను, శ్రీనివాసరావు ,ముత్యంరెడ్డి, సాయిరెడ్డి, భూషణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు

బీజేపీలో ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా కందుల జశ్వంత్


కందుల జశ్వంత్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శీల శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యాలయ జాయింట్ కార్యదర్శిగా కందుల జశ్వంత్, బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి ఆదీష్ కోర్వని నియమించినట్టు కందుల జశ్వంత్ బుధవారం తెలిపారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ బోర్డు మెంబర్ (సెన్సార్ బోర్డు మెంబర్) వారు నియమించారని అన్నారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

నవతెలంగాణ ఆర్మూర్

ఆలూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి రెండు నెలల క్రితం సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఆలూర్ మండలం రాంచంద్రపల్లి గ్రామానికి మృతదేహ. మంగళవారం రాత్రి చేరుకుంది. బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి. మృతుడికి భార్య, కూతురు, కొడుకు అఖిలేష్ కు మతిస్థిమిత ం లేదు. వీరు ఎస్సీ గోసంగి కులానికి చెందినవారు. నాలుగు సంవత్సరాల నుండి సౌదీ అరేబియాలో పనిచేసుకుంటూ కుటుంబ సభ్యులను పోషిస్తున్నాడు. ఇస్తారి మరణంతో ఆ కుటుంబం రోడ్డు పాలైనది. తినడానికి సరిగ్గా తిండి కూడా లేని పరిస్థితి ఈ కుటుంబాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదుకోవాలని కుటుంబం సభ్యులు వేడుకుంటున్నారు.

డిగ్రీ, పిజీ కళాశాలల్లో.. సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి

- పీడీఎస్‌యూ వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ పీజీ కాలేజ్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాలలో నడుపుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని గిరిరాజ్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నడుపుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ బుర్ర వెంకటేశంను హైదరాబాద్ సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అలానమస్ డిగ్రీ, పీజీ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను నడుపుతున్నారని, కోర్స్ ఫీజులకు సంబంధించిన డిగ్రీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. ఎమ్మెస్సీ విద్యార్థులకు కోర్స్ ఫీజు 36,500 ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 20వేలు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నారని తెలిపారు. మిగతా సంవత్సరానికి 16 వేల ఫీజు విద్యార్థులపైనే అదనపు ఆర్థిక భారం పడుతుందని, అన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో దాదాపు 90 శాతం మంది పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం మీదనే ఆధారపడి చదువుకుంటున్నారని, వారు చదువుకునే కాలేజీల్లో ల్యాబ్, లెక్చరర్ల కొరత ఉందని తెలిపారు. నూతన ప్రభుత్వం వెంటనే డిగ్రీ, పీజీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న పీజీ సీట్లను మరొక కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. సకాలంలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్యాం సహాయ కార్యదర్శి మస్తాన్, వినోద్


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అన్ని క్రీడాసంఘాలకు సహకరిస్తా

- కబడ్డీ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్


ఒలంపిక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన ఒలంపిక్ అసోషియేషన్, సెపక్ తక్రా జిల్లా నాయకులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ ప్రధాన కార్యదర్శిని జిల్లా ఒలింపిక్ కార్యదర్శి మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, సెపక్ తక్రా జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి హైదరాబాద్‌లోని యల్ బి స్టేడియంలోని ఒలింపిక్ భవనంలో తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని క్రీడా సంఘాలతో కలిసి క్రీడాకారులకు ఉపయోగ పడేవిధంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఒలింపిక్ సంఘానికి సూచించారు. జిల్లా ఒలింపిక్ సంఘానికి, అన్ని క్రీడా సంఘాలకు తన సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లారెడ్డి, స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. ఉమేష్, రంగారెడ్డి జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మనోహర్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్రాప్ బుకింగ్ చేయాలి

- జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్
- యాసంగి పంటలు పరిశీలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అమీర్ నగర్‌లో బుధవారం రైతులు సాగుచేసిన యాసంగి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే నెంబర్ వారీగా రైతులు వేసిన పంటలను పరిశీలించి, ఆన్ లైన్ క్రాప్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. యాసంగి సీజన్లో ప్రతి రైతు విధిగా ఎకరాకు 10 కిలోల చొప్పున నాణ్యమైన జింక్ సల్ఫేట్ వాడటం వల్ల జింకు లోపాన్ని నివారించుకోవచ్చని సూచించారు.అదేవిధంగా చౌట్ పల్లి గ్రామంలో క్రాప్ బుకింగ్ సర్వేను భీమ్ గల్ ఏడిఏ కాంపాటి మల్లయ్య పరిశీలించారు.పంట నమోదు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బద్దం లావణ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయిరాం రాజ్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాదడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

ఉపాధ్యాయునికి సన్మానం


ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఎస్ఎంసీ

నవతెలంగాణ-వర్ని (చందూర్)

మండలకేంద్రంలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సిరాజుద్దీన్ బదిలీపై వెళ్ళినందున ఎస్ఎంసీ సభ్యుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు అందించిన విషయాలను గుర్తు చేశారు. వృత్తిలో పై స్థాయికి ఎదగాలని వైఎస్ ఎంపీపీ దశాగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు గణేష్ సింగ్, జడ్పీ స్కూల్ ఇంచార్జి హెచ్ఎం, ప్రైమరీ స్కూల్ ఇంచార్జి హెచ్ఎం, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరోనాపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించాలి
- జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మౌలిక సదుపాయాలను కల్పించుటకు కృషి చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని విద్యాశాఖ అధికారికి జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. బుధవారం జెడ్పి చైర్మన్ అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశం విద్యా వైద్యంపై జెడ్పి కార్యాలయంలో చర్చించారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. కరోనా కొత్త వేరియంట్ కేసులు నమోదు అవుతున్నందున పాఠశాలలో పిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలను కల్పించుటకు కృషి చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారిని ఉద్దేశించి కరోనాపై ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పీహెచ్సీ లలో ముందు జాగ్రత్తగా అవసరమైన సదుపాయాలను కల్పించాలని, అత్యవసర విభాగాలను ఏర్పాటు చేయాలని, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. మెండోరా జెడ్పిటీసీ సభ్యులు మాట్లాడుతూ పీహెచ్‌సీలలో జరిగే సమావేశాలకు జడ్పీటీసీ సభ్యులకు ఆహ్వానించడం లేదని, డిఎంఅండ్‌హెచ్ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూస్తామని డిఎంఅండ్‌హెచ్ఓ సమాధానం ఇచ్చారు. అనంతరం ఇందల్వాయి జెడ్పిటీసీ సభ్యురాలు మాట్లాడుతూ.. ఇందల్వాయి హైవే పరిస రాల్లో ఎక్కువ యాక్సిడెంట్స్ అవుతున్నాయని అందుకు పీహెచ్సీ ఇందల్వాయిలో 24 గంటలు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆయుష్ శాఖ కూడా ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని, ఈ శాఖ కల్పించే సదుపాయాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయుష్ అధికారికి సూచించారు. డ్రగ్స్ శాఖ వారు కూడా విధిగా తనిఖీలు నిర్వహించాలని సరైన ధరలకు మందులు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని మందుల (మెడికల్ షాప్)దుకాణాల లైసెన్స్ లను తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఈఓ గోవింద్, జెడ్పిటిసి సభ్యులు గంగాధర్ మెండోరా, సుమణారెడ్డి ఇందల్వాయి, డిఇఓ దుర్గాప్రసాద్, ఆయుష్ జిల్లా అధికారి డా. రాంమోహన్, ఆరోగ్య, డ్రగ్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 15ను బంజారా దినోత్సవంగా ప్రకటించాలి

- ఎంపీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజైన ఫిబ్రవరి 15ను బంజారా దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పార్లమెంట్ సమావేశంలో అన్నారు. తెలంగాణా రాష్ట్ర నికి పసుపు బోర్డు, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీ అభినందనలు తెలిపారు. గత 9 సంవత్సరాలుగా ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిందని, రాష్ట్రపతి గా గిరిజన మహిళ ఎంపికైనప్పటి నుంచి గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు, జన్‌జాతీయ గౌరవ్ దివస్ వేడుకల వరకు ప్రయత్నంతోనే గిరిజన సమాజంలో గర్వాన్ని నింపాయని అన్నారు. తద్వారా మన దేశం చరిత్రకు బంజారా కమ్యూనిటీ చేసిన కృషి, సహకారాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. సంత్ సేవాలాల్ జీ మహారాజ్ బంజారా సమాజంలో గొప్ప ఆధ్యాత్మిక నాయకుడిగా గౌరవించబడతారని అన్నారు. భారతదేశం ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక అభివృద్ధికి ముఖ్యంగా గిరిజన సమాజానికి అసమానమైన సహకారం అందించారని, వృద్ధుల సంక్షేమం కోసం, మహిళలను గౌరవించడం, మన పర్యావరణాన్ని రక్షించడం కోసం సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నందున ఆయన బోధనలు నేటి కాలంలో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ అభిమానిగా ఆయన జయంతి ఫిబ్రవరి 15న జాతీయ సెలవుదినంగా, సేవాలాల్ మహారాజ్ బంజారా దినోత్సవంగా ప్రకటించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. 2023లో మొదటిసారిగా, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పొడవునా కార్యక్రమాలను నిర్వహించిందని తెలిపారు. ఇటువంటి చొరవ మన దేశానికి గిరిజన సమాజం యొక్క అమూల్యమైన సహకారాలు, అవగాహనను పెంపొందిస్తుందని, విశేషమైన ఆధ్యాత్మిక ప్రయత్నాలకు నిజమైన నివాళి అని అన్నారు.

ఎంఎస్పి జిల్లా అధ్యక్షులుగా సరికెల పోశెట్టి మాదిగ



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎంఆర్పి ఎస్, ఎంఎస్పిల అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘం అయిన మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగను ఎన్నుకున్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జి శనిగరపు మురళికృష్ణ మాదిగ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉద్యమ కార్యాచరణను తూచా తప్పకుండా పాటిస్తామని, మాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని సరికెల పోశెట్టి అన్నారు. బాధ్యతలను ఇచ్చిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి మంద ప్రభాకర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగా నర్సయ్య ముదిరాజ్, సహాయక కార్యదర్శి దుబ్బాక సంజీవ్ బెస్త, కార్యదర్శి వల్లెపు రవికుమార్ వడ్డెరను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మెక్కులు తీర్చుకున్న అర్బన్ ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న ధన్‌పాల్

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని బొంకన్ పల్లి గ్రామ శివారులోని మొట్ల పోచమ్మ వద్ద నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి గ్రామ సభ ఏర్పాటు చేశామని గ్రామ ప్రత్యేక అధికారి డిప్ చంద్, ఎంపిటిసి చింతల దాస్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామంలో గత ఎనిమిది నెలలుగా చేసిన జామ ఖర్చులను, ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల నుండి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కారోబార్ నరేందర్ చదివి వినిపించారు. గ్రామంలో అత్యవసరంగా ఉన్న చోట సిసి రహదారులు, డ్రైనేజీలు, తదితర పనులు ప్రారంభించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో చెత్తాచెదారం లేకుండా పరిశు భ్రత పాటించాలని, గ్రామ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. రైల్వే గేటు నుండి గ్రామ శివారు వరకు మిగిలిన పనులు పూర్తి చేసే విధంగా చూడాలని, విద్యుత్ సబ్ స్టేషన్ నూతనంగా నిర్మించడానికి గత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి వినతి పత్రాలు అందజేశా మని, దీని కోసం గ్రామ అభివృద్ధి కమిటీ ప్రత్యేకంగా కృషి చేస్తామని చైర్మన్ గోపు గోవర్ధన్ సూచించారు. సమవేశంలో పలు విషయాలపై చర్చించారు. కార్యక మంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మహేందర్, మహేష్, ప్రసాద్, పుట్నాల శ్రీనివాస్, అసాది సాయిలు, విడిసి సభ్యులు, గ్రామస్తులు, అంగన్వాడీలు వనజా,ఆసిఫ,ఆశా బండ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

ఓటరు సవరణ చేపట్టాలి



నవతెలంగాణ-రామారెడ్డి

ఓటరు సవరణను గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బి యల్ ఓ లు చేపట్టాలని ఎమ్మార్వో రోజ సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఒకటి కంటే ఎక్కువ ఓటు హక్కు వచ్చిన, చనిపోయినా, ఒక ఊరి నుండి ఇంకో ఊరికి ఓటు బదలాయింపు వంటి సవరణలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పార్వతి పెండ్లికి పుస్తెమట్టెలను సీడీసీ చైర్మన్ ఐరేణి నర్సయ్య బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లోని నిరుపేద కుటుంబాల వివాహానికి నూతన వధూవరులకు పుస్తెమట్టెలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని సిద్ధరాములు, నాంపల్లి, వధువు వరుడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్లతో, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో, సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నిర్వహణపరమైన ఏర్పాట్లపై దష్టిని కేంద్రీకరించాలని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన అంశాలతో కూడిన వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా పక్కాగా ఉండాలని, మార్పులు, చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ లో పెట్టకూడదని సూచించారు. ఓటరు జాబితాలో ఇంకనూ ఎక్కడైనా చిరునామాలు, అస్పష్టమైన ఫోటోలు ఉన్నట్లయితే జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అలాంటి వాటిని సవరించాలని అన్నారు.

ఈ విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక దష్టిని కేంద్రీకరిస్తున్నామని సీఈఓ దృష్టికి తెచ్చారు. నియోజకవర్గాల వారీగా ప్రతిరోజూ తాను సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమీక్షిస్తున్నానని, ఈ నెల 25 వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. జనవరి 6, 2024న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేసి, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా రూపొందించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళు న్నామని కలెక్టర్ అన్నారు. కాగా, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని తక్షణమే గుర్తిస్తూ, పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని సీ.ఈ.ఓ సూచించారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పుల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించాలని, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ రూపొందించిన తుది జాబితాను తమకు పంపించాలన్నారు. 2024 జనవరి 1 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారందరు ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలను ఖరారు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, భద్రతాపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, నివేదికలు సమర్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, రాజాగౌడ్, భుజంగ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ



మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామపంచాయతీలో బుధవారం ఉపాధి హామీ లో భాగంగా స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న సంవత్సరం కాలం పాటు ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించబోయే పనులను గ్రామస్తులతో కలిసి గుర్తించారు. ఇందులో భాగంగా గ్రామస్తులు పంట కాలువల పూడికతీత, స్మశాన వాటికల్లో చెట్ల, ముళ్ళ పొదల తొలగింపు, పిల్ల కాలువల మరమ్మతులు, దామర చెరువు, మల్లారెడ్డి చెరువుల్లో తూటి పొదల తొలగింపు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో పంట పొలాలకు వెళ్లే పానాధులను బాగు చేసుకుంటున్నామని స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ బాగయ్య తెలిపారు. అంతకుముందు ఈజీఎస్ అంబుడ్స్‌మేన్ శ్రీనివాసరావు గ్రామంలోని నర్సరీని, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, ఈజీఎస్ అంబుడ్స్ మెన్ శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీవో వినోద్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ బాగయ్య, పంచాయతీ వార్డు సభ్యులు చాకలి పోచయ్య, ఆంధ్రయ్య, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

రైతుబంధును విడుదల చేయాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంటను సాగుచేస్తున్న రైతులకు రైతుబంధు డబ్బులు వెంటనే విడుదల చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1లక్ష 64వేల 124 మంది రైతులు ఉండగా, వారం రోజుల క్రితం ప్రభుత్వం కేవలం 3 కోట్ల ఏడు లక్షల రూపాయలు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకుందన్నారు. ఇంకను మిగిలిన రైతులకు వెంటనే రైతుబంధు డబ్బులను విడుదల చేయాలన్నారు. యాసంగి పంట పెట్టుబడి కోసం ఇప్పటికే రైతులు ప్రయివేట్ దళారుల వద్ద వడ్డీతో డబ్బులు తీసుకున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యాసంగి పంట పెట్టుబడి కోసం వెంటనే డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో రైతులు చిరంజీవి, గోదిరాం, జైరాం, రామ్ నివాస్ పాల్గొన్నారు.

పేదల కోసం బోస్లే గోపాలరావు కంటి ఆస్పత్రి

నవతెలంగాణ-ముథోల్

పేదల కోసమే బోస్లే గోపాల్‌రావు కంటి ఆస్పత్రి అని ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు. బుధవారం ముథోల్ భోస్లే గోపాల్‌రావు కంటి దవాఖాన 27వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై ఆయన మాట్లాడారు. ఎందరో పేద కండ్లలో కాంతిరేఖలను నింపుతూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. పేదవారికి ఉచిత పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ పేద ప్రజలకు ఆపన్నహస్తంగా ముందు ఉంటుందని పేర్కొన్నారు. ఎల్వీ ప్రసాద్ కంటి విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నేతృత్వంలో డాక్టర్ జి.ఎన్.రావు ఆధ్వర్యంలో 20 డిసెంబర్ 1996 సంవత్సరంలో ముథోల్ బోస్లే గోపాల్‌రావు కంటి దావఖాన ప్రారంభమైందని, దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పేదలకు ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైతే ఉచిత శాస్త్ర చికిత్సలు నిర్వహించి, వారి కండ్లల్లో కాంతిరేఖలు నింపుతుందని పేర్కొన్నారు. 1996 నుంచి 2023 వరకు సుమారు 6లక్షల 68వేల 7వందల మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. అందులో 82వేల 614 మందికి శాస్త్ర చికిత్సలు నిర్వహించగా, ఇందులో 39వేల 669 మంది పేద రోగులకు ఉచిత శాస్త్రచికిత్సలు నిర్వహించారు. అలాగే సుమారు 70మంది రోగులకు కను గ్రుడ్డు మార్పిడి శాస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తుండటం అభినందనీయమని అన్నారు. ఆస్పత్రికి తన వంతు సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు ఆస్పత్రిలో వైస్ చైర్మెన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే వార్షికోత్సవ సందర్భంగా బెస్ట్ ఎంప్లాయ్‌గా సిబ్బంది అరవిండ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డా.సోమశిలా మూర్తి, డా. దీక్ష, డా.వర్ష, డా.ఎస్ ఎస్ గోయాల్, ముథోల్ సర్పంచ్ రాజేందర్, ఆస్పత్రి నిర్వాహకులు సందీప్‌రావు, శ్రీకాంత్, నగేష్, సిబ్బంది లక్ష్మణ్ రాజేశ్వర్, అక్షయ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- డీఈవోకు ఏఐటీయూసీ వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఏఐటీయూసీ అనుబంధ సంఘం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కామారెడ్డి డిఇఓ రాజుకు వినతి పత్రన్ని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులులతో కలిసి మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, ఫ్లడింగ్ ఆర్డర్, వంట పత్రాలు ఇవ్వాలని, జిల్లాలో వేలాది మంది మధ్యాహ్న భోజన విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకం సక్రంగా నడపలేక పోవడానికి కార్మికులకు గత ప్రభుత్వము పెంచిన వేతనాలు అమలు చేయలేదని, మెనూ చార్జీలు పెంచాలని, పెరుగుతున్న ధరలు అనుగుణంగా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు. ప్రధాన డిమాండ్లైన జిల్లాలో బకాయి ఉన్న బిల్లులను వేతనాలు వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని నిత్యవసర సరుకుల ధరలు అనుగుణంగా ఒక విద్యార్థికి 20 రూపాయలు స్లాబ్ రేట్లు ఇవ్వాలని, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంట పాత్రలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత, ప్రమాద బీమా పథకం కల్పించాలని ప్రతినెల 5వ తారీఖు లోపు విత్తనాలు బిల్లులు చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం కార్మికులకు 10,000 ఇవ్వాలని, కార్మికులకు గుర్తింపు డ్రెస్ కోడ్ అమలు తదితర డిమాండ్లతో కామారెడ్డి డీఈఓ రాజు కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి చక్రపాణి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, దుబాస్ రాములు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు రేజయుద్దీన్, సాయిలు, రేణుక కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌లో వసతులు కల్పించాలి



కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న ప్రతినిధులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎంప్లాయిస్, పెన్షనర్స్, జర్నలిస్టుల వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు ప్రస్తుతం ఉన్న వసతి సరిపోవటం లేదని వసతులు కల్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. డెంటల్, ఫిజియోథెరపీ, ఈసీజీకు సంబంధించిన విలువైన సామాగ్రి వినియోగించుకునేందుకు వసతి లేక మూలన పడి ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి వెల్‌నెస్ సెంటర్‌కు అదనపు వసతి కల్పింస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్‌రావు తెలిపారు. పెన్షనర్స్ డే సందర్భంగా కలెక్టర్‌ను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం జిల్లా నాయకులు, ఈవీఎల్ నారాయణ, ప్రసాదరావు, శిర్ప హనుమాన్లు, అందే సాయిలు, ఆజాద్ తదితరులు ఉన్నారు.

ఫ్యాక్టరీ పనులు నిలిపేదాక పోరాటం ఆగదు



రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపేదాక పోరాటం ఆగదని దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామ ప్రజలు, నాయకులు అన్నారు. బుధవారం రోడ్ నెంబర్ ఎన్‌హెచ్ 61 పాత బస్టాండ్ సమీపంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ పనులు ఆపివేయాలని నాయకులకు, అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ పనులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పంటపొలాలకు, నది జలాలకు పొంచివున్న ముప్పు..

ఇథనాల్ ఫ్యాక్టరీ స్థాపనతో చుట్టుపక్క దిలావర్‌పూర్, గుండంపల్లి, సముందర్‌పల్లి, టెంబుర్ని, బన్సపల్లి, కంజర్, సాంగ్వి, న్యూలోలం, మాడేగాం తదితర గ్రామాలకు అధిక శాతం కాలుష్యంతో సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే దుర్గంధ వాయువుతో, వ్యర్థపు నీరుతో ప్రజలు అనారోగ్యాలపాలై ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. గోదావరి నదిలో వ్యర్థపు నీరు కలవడంతో నది నీరు కలుషితమయమై చేపలు, వన్య ప్రాణులు, తదితర జీవరాశి జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు.

రాస్తారోకోతో వాహనాల దిగ్బంధం..

దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నాయకులు, రైతులు, యువకులు జాతీయ రహదారి 61 పాత బస్టాండ్ సమీపంలో రాస్తారోకోతో వాహనాలను దిగ్బంధం చేశారు. దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించగా నిర్మల్ వైపు, భైంసా వైపు రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ వచ్చి ఖచ్చితమైన హామీ ఇచ్చే వరకు కదిలే ప్రసక్తే లేదని రోడ్డుపై భీష్మించుకు కూర్చున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ గంగారెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్, నర్సాపూర్ ఎస్సై రవీందర్ నాయకులను, రైతులను బుజ్జగించినా ఫ్యాక్టరీ పనులు నిలిపివేస్తామని హామీ ఇచ్చేవరకు కదిలేది లేదని పట్టు పట్టడంతో డీఎస్పీ ఫ్యాక్టరీ స్థలానికి వెళ్లి ఫ్యాక్టరీ మేనేజర్ తో హామీ ఇప్పిస్తానని అన్నారు. దాంతో రైతులు, నాయకులంతా ఫ్యాక్టరీ ప్రాంతానికి తరలి వెళ్లారు. తహసీల్దార్ సరితను పిలిపించి రైతులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ఫ్యాక్టరీ పనులు పూర్తిగా నిలిపివేయాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రైతులు, నాయకులు హెచ్చరించారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో వాహనాల తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించి జరిమానా విధించినట్టు భిక్కనూర్ ఎస్సై సాయి కుమార్ బుధవారం తెలిపారు. మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-రామారెడ్డి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టి, బీసి, జనరల్ విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ వాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఆరో తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఫిబ్రవరి 11న నిర్వహించే అర్హత పరీక్షకు విద్యార్థులు హాజరుకావాలని సూచించారు.

నేడు శ్రీ కాలబైరవ స్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయ హుండీ లెక్కింపును నేడు(గురువారం) నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ప్రభు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసన్నపల్లి, రామారెడ్డి ఇరు గ్రామాల ప్రజలు ఆసక్తి ఉన్నవారు హుండీ లెక్కింపులో పాల్గొనడానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

మహిళా సంఘాలు అభివృద్ధిలో నడవాలి



మాట్లాడుతున్న మధుసూదన్

నవతెలంగాణ-మాక్లూర్

మహిళా సంఘాలు అభివృద్ధి పథంలో నడవాలని జిల్లా అదనపు డిఆర్‌డీఏ మధుసూదన్ , డిపిఎం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో సమైక్య ఈసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ప్రాజెక్ట్ కార్యక్రమాలపై సమీక్ష చేశారు. బ్యాంకు లింకేజీ టార్గెట్లో ఇప్పటివరకు 75శాతం ప్రగతిని మండలంలో సాధించినందున మిగిలిన 25శాతం కూడా వీలైనంత తొందరగా పూర్తి చేయుటకు ప్రణాళిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈసీ సభ్యులకు పిఎంఎఫ్ఎంఇ పథకం ద్వారా 35శాతం సబ్సిడీ పొందే అవకాశం ఉన్నందున పిండి, మసాలా, కారం, పసుపు, గిర్నిలు, బేకరీ కి సంబంధించిన మిషనరీ మొదలగు వాటిని కొనుగోలు చేసి ఆదాయం పొందే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎంటర్‌ప్రైజెస్‌లలో రెగ్యులర్ అక్టివిటీలే కాకుండా డిమాండ్ ఉన్న యాక్టివిటీలను చేసుకోవాలన్నారు. స్త్రీనిధి ద్వారా సోలార్ యూనిట్ పథకం ఉపయోగించుకున్న వారికి ప్రస్తుతం 20శాతం సబ్సిడీ ఉందన్నారు. వ్యాపార పరంగా మహిళలు ముందడుగు వేయాలని వినూత్నంగా నాటు కోళ్ల పెంపకం, సీమ పందుల పెంపకం, గాడిద పాల పోషణ వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏపిఎం అనిల్ కుమార్, సీసీలు, ఎమ్మెస్ ఓబిలు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా ధర్మారం జాతర

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని ధర్మారంలోని కోతిదేవుని ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన జాతర కన్నులపండువగా కొనసాగింది. ఈ జాతరకు వచ్చిన దుకాణ సముదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువగా, రంగుల రాట్నం వద్ద పిల్లలు, యువతీ యువకులు మహిళలు సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కోతి దేవున్ని దర్శించుకోవటం కోసం జనం బారులు తీరారు. జాతరకు వచ్చిన భక్తులు, ప్రజలకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎస్సై శ్రీకాంత్, షీటీం ఎస్సై సుమలత ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. మహిళ షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్మ రాజేందర్‌రెడ్డి, నాయకులు అయిండ్ల భూపాల్‌రెడ్డి, సురకంటి ముత్యం రెడ్డి, నాయకులు అడ్వాల రమేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుపై కంకర పడి పగిలిన అద్దాలు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఆర్టీసీ బస్సుపై కంకర రాళ్లు పడటంతో బస్సు అద్దాలు పగిలిన సంఘటన నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ఎక్స్ రోడ్డు సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి చింతల్‌చాంద వెళ్తున్న ఆర్టీసీ బస్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ ఎక్స్ రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంపై నుంచి కంకర రాళు పడ్డాయి. అటుగా బస్ రావడంతో ముందర అద్దాలపై పడటంలో అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయం డీపో మేనేజర్‌కు తెలియజేయడంతో ప్రయాణికుల సౌకర్యార్థం వేరే బస్‌ను పంపించారు.

దుబాయ్ నుంచి వచ్చి గుండె పోటుతో మృతి

నవతెలంగాణ-ఖానాపూర్

గల్ఫ్ దేశంలో రాత్రనక పగలనక కష్టపడి శ్రమించి, కొత్తగా ఇంటిని నిర్మించుకుని ఇంటి గృహప్రవేశానికి దుబాయ్ నుంచి స్వగ్రామానికి వచ్చి గృహప్రవేశం పూర్తి అయిన మూడు రోజులకే గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన జోగు రవి(32) గత ఐదు సంవత్సరాల క్రితం నుంచి బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. కష్టపడి డబ్బులు జమ చేసి ఖానాపూర్‌లోని శ్రీరామ్ నగర్‌లో కొత్త ఇల్లును నిర్మించుకున్నాడు. ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో గృహప్రవేశం చేసుకోవాలని పది రోజుల క్రితం ఖానాపూర్‌కు వచ్చాడు. ఆదివారం గృహప్రవేశ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నాడు. కాగా పండుగలు పూర్తి చేసుకుని ఆనందంగా కుటుంబ సభ్యులతో గడిపాడు. కాగా మంగళవారం రాత్రి రవికి చాతిలో నొప్పి రావడంతో వెంటనే ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రవి అప్పటికే మృతి చెందారని వైద్యులు పరీక్షలు చేసి నిర్ధారించారు. దీంతో ఆస్పత్రిలో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఎంతో సంతోషంతో గృహప్రవేశానికి వచ్చిన రవి మృతి చెందడంతో ఖానాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య సుమలత ఒక కుమారుడు కూతురు ఉన్నారు. అంతేకాకుండా తనపై ఆధారపడి ఉన్న ఇద్దరు వృద్ధ తల్లిదండ్రులు సైతం ఉన్నారు. ఈ సంఘటనతో శ్రీరామ్ నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.